# ట్రాక్టర్ కేజీవీల్స్‌తో రోడ్లపైకి వస్తే చర్యలు

## జిల్లా ఎస్పీ బాలస్వామి

**మెదక్ అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త :** ట్రాక్టర్ కేజీవీల్స్‌తో రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ట్రాకర్టను కేజీవీల్స్‌తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపైకి నడపడం వల్ల రోడ్లు పాడవుతాయని, ట్రాక్టర్లను కేజీవీల్స్‌తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లుపై నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని, కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనిచేయడానికి ఉపయోగించే కేజీవీల్స్‌ను రోడ్లపైకి తీసుకురావడం వల్ల రోడ్లు ధ్వసం అవుతున్నాయని, కాబట్టి ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్లేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజీవీల్స్‌తో రోడ్లపై నడపవద్దని, అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజి అయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ట్రాక్టర్ కేజీవీల్స్‌తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కాబట్టి ఈ విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలన్నారు.




# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఇసుక లారీ...

**బెజ్జంకి, జనవరి 16, ప్రభాతవార్త :** లారీ అదుపు తప్పి ఆర్టీసి బస్సును ఢీకొట్టిన సంఘటన మంగళవారం మండలపరిధిలోని తోటపల్లి శివారులోని రాజీవ్‌రహదారిపై జరిగింది. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ నుంచి బెజ్జంకికి ప్రయాణీకులతో బయలుదేరిన బస్సు తోటపల్లి శివారు రాజీవ్‌రహదారిపైరి చేరుకోగా హైదారాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న ఇసుక లారీ డ్రైవర్ అజాగ్రత్తతో వేగంగా డివైడర్ దాటి రావడంతో గమనించిన బస్సు డ్రైవర్ సంపత్ చాకచక్యంగా వ్యవహారించి ముందుకు పోనివ్వడంతో లారీ బస్సు వెనుక భాగాన్ని ఢీకొట్టి పక్కనేఉన్న చెట్ల పొదల్లోకి దూసుకుపోయింది. దీంతో వెనుకభాగంలో కూర్చున్న ఇద్దరు ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయని వారిని కరీంనగర్‌లోని ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ మద్యం తాగి నడుపుతున్నాడని స్థానికులు తెలిపారు. బస్సు డ్రైవర్ బస్సును ముందుకు పోనివ్వకుంటే లారీ నేరుగా బస్సు ముందు భాగాన్ని ఢీ కొట్టేదని ప్రయాణీకులు తెలిపారు. ప్రాణాపాయాన్ని తప్పించినందుకు బస్సులోని ప్రయాణీకులు, గ్రామస్తులు డ్రైవర్ సంపత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


సింగూరు నుంచి వనదుర్గా ప్రాజెక్టుకు నీటిని వదిలిన దృశ్యం

## జలకళను సంతరించుకున్న ఘనపురం ఆనకట్ట

**పాపన్నపేట, జనవరి 16, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రం ఏడు పాయల వనదుర్గా ఆలయ సమీపంలోని వనదుర్గా ప్రాజెక్టు (ఘనపురం ఆనకట్ట) జలకళను సంతరించుకుంది. యాసంగి పంటల సాగుకై సింగూరు ప్రాజెక్టు నుంచి 350 ఎంసీఎఫ్‌టీల నీటిని ఈ నెల 12వ తేదీన దిగువకు విడుదల చేయగా ఆ నీరు మంగళవారం ఉదయం వనదుర్గా ప్రాజెక్టుకు చేరుకోవడంతో ఆలయకట్ట జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు దిగువ ఉన్న పంటల సాగుకు ఫతేనహర్, మహబూబ్ నహర్ కాల్వల ద్వార సాగు నీటిని కిందికి వదులుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రాజెక్టుకు నీరు చేరుకోవడంతో రైతన్నలు ఆనందం, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఫిబ్రవరి 14 వరకు భద్రతా మహోత్సవాలు

### రవాణ శాఖ ఉప కమిషనర్ శివలింగయ్య


భద్రత మహోత్సవ ప్రచార ర్యాలీని ప్రారంభిస్తున్న శివలింగయ్య

**జహీరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీవరకు రవాణా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా రవాణ శాఖ ఉప కమిషనర్ శివలింగయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని చెక్‌పోస్టు ఇన్‌చార్జి అధికారి జివి శ్రీనివాస్‌గౌడ్, సంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి కంచర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన లారీ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక ప్రమాదం చోటచేసుకుంటోందని విచారం వ్యక్తంచేశారు. జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలను తోలితే ప్రమాదాలకు ఆస్కారం ఉండదని, ఇండ్లలో తమకొరకు కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారన్న నిజాన్ని దృష్టిలో పెట్టుకుని వాహనాలను తోలాలని సూచించారు. ఈ సందర్బంగా రహదారి భద్రతా నిబంధనలు పాటించండి-హీరో అవ్వండి అని సూచించారు. రోడ్డు భద్రతపై కరపత్రాలను, ప్రచార సమాగ్రిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో చెక్‌పోస్ట్ సీనియర్ మోటారు వాహన తనిఖీ అధికారి నరేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనగర్ గ్రామ అవతరణ దినోత్సవం



లక్ష్మీనగర్ గ్రామ అవతరణ దినోత్సవాన్ని చేసుకుంటున్న గ్రామస్థులు

**పాపన్నపేట, జనవరి 16, ప్రభాతవార్త:** మండలంలోని లక్ష్మీనగర్ గ్రామం అవతరించి 75 సంవత్సరాలు పూర్తయి 76వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్బాన్ని పురస్కరించుకుని గ్రామస్థులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. సంక్రాంతి పర్వదినం రోజునే 75 సంవత్సరాల క్రితం గ్రామం ఏర్పడిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ చాటినవారికి బహుమతులు అందచేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి ఒకరికి ఒకరు నోటిని తీపి చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనురాధ, ఎంపిటిసి సభ్యురాలు నాగదుర్గా, లక్ష్మీనగర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పెండ్యాల ప్రసాద్, అధ్యక్షులు పిన్నాక ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు ఏడుకొండలు, నిర్వాహకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించండి

### టిటిడి చైర్మన్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ వినతి

**హుస్నాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించాలని టిటిడి చైర్మెన్‌కు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినతి పత్రం అందజేశారు. మంగళవారం తిరుమతి తిరుమల వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ చైర్మన్ భూమర కర్నాకర్‌రెడ్డి శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్బంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజల కోరిక మేరకు ఈ ప్రాంతంలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలని, అందుకు కావాల్సిన స్థలాన్ని సమకూరుస్తామన్నారు. స్వామి వారి కృప హుస్నాబాద్ ప్రాంత ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలని కోరుకుట్లు ఆయన తెలిపారు.


టిటిడి చైర్మన్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసుకుందాం

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 16, ప్రభాతవార్త:** అధికారులు సమిష్టిగా పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తయ్యేలా ఎవరికివారు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ఎస్‌డిఎఫ్ పనులు, మన ఊరు మన బడి, సబ్ సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ ఇంజనీరింగ్ శాఖలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పిహెచ్‌సిలు, ఎంసిహెచ్, సబ్ సెంటర్ల పనులు, విద్యాశాఖకు సంబంధించి మనఊరు మన బడి పనులను త్వరిత గతిన పూర్తయ్యేలా పనులను వేగవంతంగా నాణ్యవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. నిర్మాణం పనులు పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాలకు చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నిధులతో చేపట్టిన పనులలో పురోగతిలో ఉన్న వాటిని వెంటనే పూర్తయ్యేలా చేయాలని, టెండర్స్‌లు పూర్తి కావాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్టర్‌లను కో-ఆర్డినేట్ చేసుకుని పనిచేయించుకోవాలన్నారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, డిఎంఆండ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రీ దేవి, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర సంగారెడ్డి, పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, ఈడబ్లుఐడీసి, టిఎస్ఎంఐడిసి ఈఈలు, డిఈలు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

### ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 16, ప్రభాతవార్త:** ఓటరు జాబితాలో పేర్ల మార్పు, చేర్పులకు కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ పలు విషయాలను ప్రకటించారు. ఈ నెల 20, 21వ తేదీలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ)లు ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటారన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు హక్కును నమోదు చేసుకునేందుకు ఫారం 6ను, మార్పులు చేర్పులకు ఫారం 8ని వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఓటు హక్కు లేని అర్హులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి జిల్లా ప్రజలకు సూచించారు.


బోనాల బండ్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

## భక్తులతో కిక్కిరిసిన బండ మల్లన్న

**మిరుదొడ్డి, జనవరి 16, ప్రభాతవార్త :** ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినాన జరిగే వీరారెడ్డిపల్లి, జంగపల్లి గ్రామాల శివారులో గల బండ మల్లన్న జాతర సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. బండపై వెలసిన మల్లికార్జున స్వామి, శివుడు, అంజనేయస్వామితోపాటు ఇతర దేవతామూర్తులను దర్శించుకునేందుకు దుబ్బాక నియోజకవర్గంలోని అయా మండలాల నుంచి ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వీరారెడ్డిపల్లి, జంగాపల్లి పరిసరా గ్రామాలకు చెందిన బోనాల బండ్లు డప్పు చప్పుళ్లతో మల్లికార్జున స్వామితో పాటు ఇతర దేవతామూర్తులు చుట్టూ బండ్ల ఊరేగింపు ప్రధాన అకర్షణగా నిలిచింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అలయ కమిటీ ప్రత్యేక ఏర్పాటుచేసింది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ నేతృత్వంలో మిరుదొడ్డి, భూంపల్లి పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

**జాతరలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

కాగా దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి బండపై వెలిసిన మూలవిరాట్ మల్లికార్జున స్వామితో పాటు ఇతర దేవత మూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని అలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు సోలిపేట సతీష్‌రెడ్డి, కంచం యాదగిరి, పన్యాల వెంకటరెడ్డి, కాలేరు శ్రీనివాస్, బాల మల్లేశంగౌడ్, లింగాల వెంకటరెడ్డి, జంగం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

### -జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ జాసన్

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 16, ప్రభాతవార్త:** కార్మికుల పిల్లలు, కార్మికులకు ఉపకార వేతనాలను అందుకునేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ జాసన్ తెలిపారు. తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి ద్వార అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటర్ రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక, ఇతర ట్రస్టులలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు, కార్మికులు 2022-23 విద్యా సంవత్సరం పదవ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ మెడిసిన్, లా, బిఎస్‌సి (అగ్రికల్చర్), బీపీఎ్స, ఎంసీఏ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, బిబిఏ ఎంబీఏ, డిప్లమా ఇన్ మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్ కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనంకు ఎంపిక చేయడం జరుగుతుందని, అందుకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ధరఖస్తుల పత్రాలను సంబంధిత సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయంలో పొందవచ్చని జాసన్ వివరించారు. పూర్తి చేసిన ధరఖాస్తులను ఫిబ్రవరి 15వ తారీఖు లోపు సబంధిత శాఖ కార్యాలయంలో అందచేయాలన్నారు. అసంపూర్తి, నిర్ణీత గడువులోగా అందించని ధరఖాస్తులను తిరస్కరిస్తామన్నారు. అభ్యర్థులను క్లాసు, కోర్సులలో మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు ఉపకార వేతనాలను సంబంధిత సహాయ కమిషనర్లు మే డే వరకు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలల జమ చేస్తారని ఉప కమిషనర్ జాసన్ వివరించారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జనవరి16 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని జీపీడీపీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జిల్లా పంచాయితీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటే దేశాన్ని అభివృద్ధి చేసుకున్నట్లు అన్నారు. గ్రామ పంచాయితీల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన విధానంలో మార్పులు వస్తాయన్నారు. జనవరి 31 లోపు గ్రామ పంచాయితీల డెవెలప్‌మెంట్ ప్లాన్‌లు తయారు చేసుకోవాలని, జీపీడీపీ ప్లాన్‌లు చేసి ఈ గ్రామ్ స్వరాజ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లా, మండల ప్లాన్‌లు ఫిబ్రవరి నెలలో తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డీఆర్‌డీవో శ్రీనివాస్, జెడ్పీసీఈవో శైలేష్, డీపీవో సాయిబాబా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెలే

**నారాయణఖేడ్, జనవరి 16 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం నారాయణఖేడ్ పట్టణంతో పాటు నారాయణఖేడ్ మండల పరిధిలోని ర్యాకల్, గంగాపూర్, పోతన్‌పల్లి, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి హైమాక్స్ లైట్లను, సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ హయాంలో ప్రతి గ్రామానికి రోడ్లు, మంచినీటి సౌకర్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ తనయుడు రమేష్‌చౌహాన్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆనంద్ స్వరూప్‌శెట్కార్, ఉప ఫ్లోర్‌లీడర్ దారం శంకర్‌సేట్, కౌన్సిలర్లు, గంగాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్ నగేష్, దత్తుగౌడ్, మాజీ ఎంపీటీసీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


హైమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

# 'పది' పరీక్షలో వంద శాతం ఫలితాలు సాధించాలి

### విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలి.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గంలో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచేలా కల్సికట్టుగా పని చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు కోరారు. పదో తరగతి ఫలితాలపై మంగళవారం సిద్దిపేట నియోజకవర్గ విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్‌స్కూల్స్, కస్తూర్బా, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో అయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో స్పూర్తి కొనసాగించాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గం పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఫలితాలు వచ్చే విధంగా సమిష్టి కృషి చేయాలన్నారు. ఎప్పటిలాగే పరీక్ష ఫలితాలపై దృష్టిపెట్టి సిద్దిపేట ప్రతిష్ట గౌరవాన్ని కొనసాగించాలన్నారు. ఫలితాలపై ప్రణాళిక తయారుచేసుకొని ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. ఇంటివద్ద పిల్లలు ఫోన్‌లు వినియోగించకుండా.. టివిలు చూడకుండా పిల్లలకు చెప్పాలన్నారు. తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లల చదువుకు పదో తరగతి తొలిమెట్టు అని చెప్పాలన్నారు. తల్లిదండ్రుల్లో ఆత్మవిశ్వాసం విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. ఇప్పటినుంచే ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేయాలని అందుకు తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.

పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలని.. కేర్ టీచర్ ఏర్పాట చేయాలన్నారు. కేర్ టీచర్‌తో మాట్లాడడంతో పాటు పిల్లల తల్లిదండ్రులకు ఉత్తరం కూడా పంపించడంతో పాటు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. త్వరలోనే సమీక్షా నిర్వహిస్తానని తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ నోడల్ అధికారి రామస్వామి, ఎంఈవోలు శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, దేశిరెడ్డిలు ఉన్నారు.


ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న దృశ్యం

## రూ. కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

### పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**కొండపాక, జనవరి 16, ప్రభాతవార్త:** రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న చందంగా కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వభూమి కబ్జాకు గురౌతున్నా పట్టించుకునే నాథుడే కరువైన ఉదంతం కొండపాక శివారులో ప్రత్యక్ష సాక్షిగా నిలిచింది. కొండపాక శివారులోని రాజీవ్ రహదారి పక్కనున్న సర్వే నంబర్ 310 కొన్ని దశాబ్దల నుండి రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా ఉంది. ఆ భూమి రాజీవ్ రహదారి పక్కన ఉండడం, కోట్ల రూపాయల విలువ పలుకుతుండడంతో ఆర్థిక, రాజకీయ పలుకుబడి కలిగిన కొంతమంది అక్రమార్కుల కండ్లుపడి ప్రస్తుతం ఆ భూమి అన్యాక్రాంతం(కబ్జా) అవుతున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొట్ల రూపాయల విలువైన దాదాపు 5 ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతున్న అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకొకపోవడంతో మాముళ్ల మత్తులోపడి అధికారులు చర్యలు తీసుకొవడంలేదని గుసగుసలు ఘటుగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని అక్రమార్కుల కబంధ హస్తాల నుండి కాపాడలని ప్రజలు కోరుతున్నారు.



పోలీసుల అదుపులో పోలీసులపై దాడి చేసిన వ్యక్తులు

## పోలీసులపై దాడి చేసిన నలుగురి అరెస్టు

### -పరారీలో మరో ఇద్దరు... నలుగురికి 14 రోజుల రిమాండ్

**జహీరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని పస్తాపూర్‌లో ఈ నెల 14వ తేదీన పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న గొడవను సద్దుమణిగించేందుకు వెళ్లిన పోలీసులపై దాడి చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించిన సంఘటనకు సంబంధించి ఎస్ఐ ఎ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకాం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 14న రాత్రి 10.30 గంటల ప్రాంతంలో గొడవ జరుగుతోందని 100కు సమాచారం అందడంతో రక్షక్ డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, ఇద్దరు కానిస్టేబుళ్లతో సంఘటన స్థలానికి చేరుకోగా గొడవ తీవ్ర రూపం దాలుస్తుండటంతో హెడ్ కానిస్టేబుల్ తిరుపతి బ్లూకోర్టుకు సమాచారం అందించార. బ్లూకోర్టు డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్, అశోక్, హోంగార్డులు సంఘటన స్థలానికి చేరుకుని గొడవలను ఆపేయత్నం చేస్తుండగా గొడవలుపడుతున్న గౌస్‌షా, కాలపల్లి యోసేఫ్, ప్రవీణ్, చాకలి శ్రీను, సిరాజ్, జనార్థన్ కలిసి పోలీసులతో గొడవ పడి హెడ్ కానిస్టేబుల్ చేతిలోని లాఠీ లాగుకుని శ్రీనివాస్‌ను కొట్టి గాయపర్చారన్నారు. శ్రీనివాస్‌పై దాడిచేయడంతోపాటు ఇతర సిబ్బందిని చొక్కా పట్టుకుని దొబ్బేసి దురుసుగా ప్రవర్తిస్తూ విధుల నిర్వహణకు ఆటంకం కల్పించారన్నారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని రామాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. పోలీసులపై దాడిచేసిన పస్తాపూర్‌కు చెందిన గౌస్ షా, కాలపల్లి యోసేఫ్, సూర్యపేట ప్రవీణ్, చాకలి శ్రీనివాస్‌లను రిమాండ్‌కు తరలించగా న్యాయమూర్తి సదరు నిందితులకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు వివరించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, త్వరలో ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలిస్తామని ఎస్ఐ ఎ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు.

## గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య

**న్యాల్‌కల్, జనవరి 16, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోలీసు ఠాణా పరిధిలోని హుసెల్లి గ్రామశివారులో జరిగింది. ఎస్ఐ రామునాయుడు కథనం ప్రకారం... ఈ నెల 12న ఉదయం 6.30 గంటల ప్రాంతంలో హుసెల్లి చౌరస్తాకు దగ్గరలోని కర్నె జైపాల్ హోటల్ వెనుకాల మహ్మద్ షమిఖాన్‌కు చెందిన వ్యవసాయ బావిలో గుర్తుతెలియని వ్యక్తి(30-35) దూకి ఆత్మహత్య చేసుకు న్నాడు. హోటల్ యజమాని కర్నె జైపాల్ విషయాన్ని గ్రామస్థులకు సమా చారం అందించగా పంచాయతీ కార్యదర్శి మల్కాపూర్ నాగభూషణం సోమ వారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతడివద్ద 9765110556 లభించిన మృతుడి ఆచూకి తెలియలేదన్నారు.

## అక్కన్నపేటలో కారు బోల్తా.. ఒకరు మృతి...

**అక్కన్నపేట, జనవరి 16, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు కారు బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన అక్కన్నపేటలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి గుంటూరు జిల్లాకు చెందిన శికరేవతి తన భర్త గర్నెపూడి అభేదజ్ఞ తల్లి గుజ్జర్లపుడి కమలమ్మలతో కలసి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తమ ఇంటికి వెళ్లి కారునంబర్ ఎపి15బిఎన్3357 కారులో తిరిగి కరీంనగర్ వస్తుండగా మార్గం మద్యలో అక్కన్నపేట శివారులో ఏనెవద్ద ఉన్న కల్వర్టును ఢీకొనగా కారు బోల్తాపడి లోయలోపడిపోవడంతో కమలమ్మ(84) అక్కడికక్కడే మృతి చెందగా కారులో దంపతులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని విషయం గమణించిన స్థానికులు 108కి సమాచారం అందిచి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై బాదితుల బందువైన షికా రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపారు.


బోల్తాపడిన కారు దృశ్యం



ముగ్గులకు బహుమతులు అందచేస్తున్న కాంగ్రెస్ నాయకురాళ్లు

## సంబరంగా సంక్రాంతి..పోటాపోటీగా మహిళల ముగ్గులు

**జోగిపేట, జనవరి 16, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. మంగళవారం పండగను పురస్కరించుకుని ఇళ్ల ముందు ముగ్గులువేసి పలు రంగులతో అలంకరించారు. మహిళలు పండగ సందర్భంగా ఉదయాన్నే లేచి కళ్యాపి చల్లి ముగ్గులు వేశారు. కొంతమంది రాజకీయ పార్టీల అభిమానం చాటుకునేలా ముగ్గులు వేశారు. పదవ వార్డులో కాంగ్రెస్ అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలకు సంబంధించిన ముగ్గువేసి రంగులతో అలంకరించారు. ఇదిలా ఉండగా యువకులు పెద్దఎత్తున పతంగులు ఎగురవేశారు. ముఖ్యంగా పతంగులు డిజె సౌండ్ సిస్టమ్ పెట్టుకొని ఎగురవేశారు. ఇదిలా ఉండగా కొన్ని వీధుల్లో రంగవల్లులకు పోటీలు నిర్వహించి మంచిగా వేసినవారికి బహుమతుల అందచేశారు. పదవ వార్డులో కాంగ్రెస్ నాయకులు గుర్రం క్రిష్ణ సతీమణి చక్కటి ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందచేశారు.

**17వార్డులో...**

జోగిపేటలోని 17వ వార్డులో కౌన్సిలర్ చిట్టిబాబు ఇంటింటికి గాలిపటాలు, చెరక దారంతోపాటు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వార్డులోని ఇంటింటికీ అందచేశారు. తనవంతు సహాయసహకారాలు ఎల్లపుడు వార్డు ప్రజలకు ఉంటాయని, వార్డు అభ్యున్నతికి నిరంతరం సేవచేస్తూనే ఉంటానని వార్డు ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.

## హుస్నాబాద్‌లో తీరువాభరణ శోభాయాత్ర



హుస్నాబాద్‌లో తీరువాభరణ శోభాయాత్ర దృశ్యం

**హుస్నాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని సిద్దేశ్వర గుట్టపై వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రోజున తీరువాభరణ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు తీరువాభరణములను పూజించి శోభాయాత్రగా నగరంలో సంకీర్తనలో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలతో హారతులు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, దేవాలయ చైర్మెన్, గురుస్వామి ఆకుల వెంకన్న, బోజు రమాదేవి రవిందర్, కౌన్సిర్లు చిత్తారి పద్మ, వల్లపు రాజు, పెరుక భాగ్యరెడ్డి, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, హుస్నాబాద్ మాజీ సర్పంచ్, డిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, ఎక్సైజ్ అధికారి అయిలేని శ్రీనివాస్‌రెడ్డితో పాటు పాల్గొన్నారు.

## కోడి పందాల్లో విజయం సాధించిన తెలంగాణవాసులు



కోడిపందాల్లో పాల్గొన్న శివ్వంపేట వాసులు

**శివ్వంపేట, జనవరి 16 ప్రభాతవార్త:** సంక్రంతి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాలో కోడిపందాలు నిర్వహించడం జరిగింది. ఈ కోడిపందాల్లో పాల్గొన్న తెలంగాణ వాసులు విజయం సాధించారు. కృష్ణా జిల్లా ఆకునూరు గ్రామంలో పెద్దఎత్తున కోడిపందాల్లో పాల్గొన్న ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం సరదాగా కోడిపందాలకు వెళ్తుంటారు. అయితే వీరు తీసుకెళ్లిన ఐదు కోళ్ల పందాల్లో పాల్గొని ప్రతి ఒక్క కోడి లక్ష రూపాయల చొప్పున విజయం సాధించడం జరిగింది. అక్కడి నిర్వాహకులు రూ. 5 లక్షల బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కమలయ్యగారి వేణు, ఓబుల్‌రెడ్డి, సీహెచ్. లక్ష్మణ్, కరుణాకర్, రవితేజ, రాజ్‌కుమార్, లోకేష్ తదితరులు ఉన్నారు.

## గౌరారంలో ఇంటింటికి కాషాయ జెండాల పంపిణీ



గౌరారంలో కాషాయ జెండాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**వర్గల్, జనవరి 16 (ప్రభాతవార్త):** అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట ఈనెల 22న ఉన్నందున వర్గల్ మండలంలోని గౌరారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ భజన మండలి, సీతారామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ఇంటింటికి కాషాయ జెండాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి హిందువు కాషాయ జెండాలను వారి వారి ఇళ్ళపై ఎగురవేయాలని తెలిపారు. గౌరారం గ్రామానికి చెందిన కంచర్ల మల్లేశంగౌడ్, భూమిరెడ్డి మధుసూదన్‌రెడ్డిల సహకారంతో గ్రామంలోని ప్రతి ఇంటికి కాషాయ జెండాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా భజన మండలి సభ్యులతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రుస్తుంపేటలో వికసిత భారత్ సంకల్ప యాత్ర

**నర్సాపూర్, జనవరి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామంలో మంగళవారం ప్రభుత్వ అధికారులు. ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొనగా వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహించడం జరిగింది. గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వ అధికారులు గ్రామంలో పర్యటించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ బాస్కర్‌రాజు, నర్సాపూర్ బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, భూత్ అధ్యక్షులు వెంకటేశ్, శక్తి కేంద్రం ఇంచార్జీ శ్రీకాంత్‌చారి. వార్డు సభ్యులు శ్రీశైలం, వార్డు సభ్యులు, వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు





ద్వాదశ జ్యోతిర్లింగ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, సామూహిక నోములో పాల్గొన్న మహిళలు

# శివాలయంలో లక్ష పుష్పార్చన, ఏకదశరుద్రాభిషేకాలు

**పెద్దశంకరంపేట, జనవరి 16 ప్రభాతవార్త:** పట్టణంలో మకర సంక్రమణ మహోత్సవాన్ని పురస్కరించుకొని సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పెద్దశంకరంపేటలోని ద్వాదశ జ్యోతిర్లింగ శివాలయంలో ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక ఏకరుద్రాభిషేకం, లక్ష పుష్పార్చన, గణపతిపూజ, ఏకదశ రుద్రాభిషేకం, బిల్వార్చన తదితర పూజలు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయంలో ఆర్య వైశ్య మహిళలు క్వింటాళుపావు పసుపు, క్వింటాళు పావు కుంకుమ, క్వింటాళుపావు బెల్లం, క్వింటాళు పావు నువ్వులు, క్వింటాళుపావు బియ్యం తదితర వస్తువులతో సామూహికంగా నోములు నోముకొని ముత్తయిదులకు నోములు ఇచ్చిపుచ్చుకున్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అన్ని గ్రామా ల్లో మహిళలు వాకిళ్లలో పలురకాల రంగులతో ముగ్గులు వేసుకున్నారు. గొబ్బెమ్మలు, చెరుకుగడలు, రేపళ్లను వాకిళ్లలో ఉంచి పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు కేరింతలు కొడుతూ గాలిపటాలు ఎగురవేశారు. గృహాలలో చిన్నారులకు భోగి పాలుపోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కె. లక్ష్మీ, మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల ఉన్నారు.



విజేతలకు బహుమతులు అందజేసిన గ్రామ పెద్దలు

## చిప్పల్‌తుర్తిలో వాలీబాల్ టోర్నమెంట్

**నర్సాపూర్, జనవరి 16, ప్రభాతవార్త:** మకరసంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సంక్రాంతి పండగ రోజున గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామ యువజన సంఘాల సౌజన్యంతో గ్రామ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలో గ్రామానికి చెందిన సుమారు 8 వాలీబాల్ టీం లు పాల్గొన్నాయి. ఈ మేరకు సాయంత్రం వరకు ఈ పోటీలు రసవత్తరంగా సాగగా ఇందులో మొదటి విజేతగా గ్రామానికి చెందిన సిపిటి ట్రక్చర్ వాలీబాల్ జట్టు విజయం సాధించగా రెండవ స్థానంలో గ్రామానికి చెందిన సిపిటి అంటర్స్ టీం జట్టు రెండవ స్థానంలో విజయం సాదించింది. ఈమేరకు గ్రామ సర్పంచ్ పులిమామిడి శ్యామల లక్ష్మణ్‌గౌడ్, ఉప సర్పంచ్ అశ్విని , గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేఖ లతో పాటు గ్రామ పెద్దల సమక్షంలో వాలీబాల్ విజేతలు మొదటి బహుమతి సిపిటి ట్రక్చర్‌కు, రెండవ బహుమతి సిపిటి అంటర్స్‌లకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిమామిడి శ్యామల లక్ష్మణ్‌గౌడ్, ఉప సర్పంచ్ అశ్విని, పంచాయతీ కార్యదర్శి సురేఖ, మాజీ ఎంపిటిసీ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ నాయకులు సురేశ్‌గౌడ్,. బాస్కర్‌చారి, కైసర్, మండల కోఆప్షణ్ సభ్యులు కలీమ్ ఇమ్రాన్‌ఖాన్, ఎల్లయ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను పరిష్కరించాలి

**నర్సాపూర్, జనవరి 16, ప్రభాతవార్త:**

రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైతురక్షణ సమితి నాయకులు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును హైద్రాబాద్‌లో కలిసి వినతి చేశారు. మంగళవారం తెలంగాణ రైతు రక్షణ సమితీ రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు అధ్యక్షతనలో తెలంగాణ రైతు రక్షణ సమితీ మెదక్ జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్యయాదవ్, జిల్లా కోశాధికారి మాచునూరి శ్రీశైలంయాదవ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాఘ వేందర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రామలింగారెడ్డి లు మూడు జిల్లా ల తెలంగాణ రైతదు రక్షణ సమితీ నాయకులు అందరు కలిసి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, అలాగే ధరణి ఇంచార్జీ కోదండరెడ్డి లను మర్యాద పూర్వకంగా కళిశారు. ఈ సందర్భంగా మంత్రి రైతు రక్షణ సమితీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్బంగా రైతు రక్షణ సమితీ నాయకుల మాట్లాడుతూ పంటరుణాలు, రైతుభరోసావంటి రైతుసమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్బంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సానుకూలంగా స్పందించారని తప్పకుండా రైతు సమస్యలు ఏమి ఉన్నాయో వాటినన్నింటిని పరిష్కరిస్తామని హామి ఇచ్చారని వారు తెలిపారు.

### ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ వేగవంతమయ్యేలా చొరవ చూపాలి

**-మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్**

**పెద్దేముల్, జనవరి 16, ప్రభాతవార్త:**

ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ వేగవంతమయ్యేలా చొరవ చూ పాలని మహజన సోషలిస్టు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పి,ఆనంద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం పెద్దేముల్ మండలం చైతన్యనగర్‌లో కేంద్ర సాంసృతిక, పర్యాటక శాఖ మాత్యులు జి,కిషన్‌రెడ్డికి జిల్లా ప్రదాన కార్యదర్శి స్వామిదాసు, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో వివిధ ఉద్యోగ అవకాశాలు, ఉపాధి సంక్షేమ పథకాలు వివిద రకాలుగా మాదిగ ఉపకులాలకు రావాలసిన వాటా దక్కాలంటే ఎస్‌సి రిజ ర్వేషన్ వర్గీకరణ తప్పనిసరిగా చేసిన తరువాత ఆదిశగా ముం దుకు వెళ్ళాలని, దాని వల్లనే మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. రాబోయే రెండు, మూడు నెలల్లో దేశం మొత్తం ఎన్నికలు జరుగుతున్న సందర్బంగా కొత్త ప్రభుత్వం కొలువు దీరకముందే ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని, దానిపై ఒత్తిడి తెచ్చే విధంగా కేంద్రమంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యంఆ ర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, కార్యదర్శి అంజి మాదిగ, జానీ మాదిగ, విద్యార్థి నాయకుడు సదానందం తదితరులు పాల్గొన్నారు.



జాతర మహోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న వాల్డస్ రాధామల్లేష్‌గౌడ్

## జాతర మహోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**నర్సాపూర్, జనవరి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వెలిసిన శ్రీకేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవ జాతర మహోత్సవవాల వాల్‌పోస్టర్‌ను మంగళవారం శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలోఈ మహోత్సవాల నిర్వాహకుల వాల్డస్ రాధామల్లేష్‌గౌడ్ చేతులమీదుగా మహోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మల్లికార్జునస్వామి వార్షిక మహోత్సవాల నిర్వాహకులు వాల్డస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ గొల్లపల్లిలోని శ్రీ కేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి దశమ వార్షికోత్సవ జాతర మహోత్సవాలను ఈ నెల 23 నుండి 26 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈమేరకు ఈ నెల 23 న మంగళవారం సుప్రభాత సేవ, దేవతాపూజా, గంగకు వెళ్ళుట, 24 న బుధవారం సుప్రభాత సేవ, గురుపూజ, సామూహిక ఘటాబిషేకం, గండదీపాలు, దేవుని లగ్నం, అగ్నిగుండాలు, బోనాల ఊరేగింపు, బండ్ల ఊరేగింపు తీర్థ ప్రసాద వితరణ, 25 న గురువారం సుప్రభాతసేవ, గురుపూజ, గోపూజ, గణపతి పూజ, దేవాతాహ్వానము, రుద్రయాగం, సామూహిక సత్య నారాయణ వ్రతాలు, 26 న శుక్రవారం సుప్రభాత సేవ, దేవాతాపూజ, రథోత్సవం, హారతీ, తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, కాగా ఈ ఆలయంలోశ్రీ మల్లికార్జునస్వామి ఆలయ దశమ వార్షికోత్సవ జాతర బ్రహోత్సవాలనుశ్రీగురుమదనానంద సరస్వతి ఫీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతిస్వామి ఆశీర్వాద పూర్వక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ గౌడిచర్ల హరికృష్ణశర్మ, హరిప్రసాద్‌శర్మ ల పౌరోహిత్య వైదిక నిర్వహణలో వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు గ్రామ పరిసరా గ్రామ ప్రజలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవాలను విజమయవంతం చేయాలని నిర్వాహకులు వాల్డస్ రాధామల్లేష్‌గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలోఉప్పలవు శ్రీను, శ్రీకాంత్, ఆంజనేయులు, ఆనంద్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన మనోహరన్న కృషి

**-తాండూరులో మూడు ఆధార్ సెంటర్లు ప్రారంభం**

**-మాటలు కాదు పనులు చేసి చూపించి**

**ప్రజల హృదయాలను కొల్లగొట్టిన ఎమ్మెల్యే**

**పెద్దేముల్, జనవరి 16, ప్రభాతవార్త:** ప్రజలకు అనుగుణంగా ఆధార్ సెంటర్లు లేక జనం కష్టాలు పడుతుండటంతో ఎన్నికల లో ఇచ్చిన హామిని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అమలు పరిచారు. అందుకు అనుగుణంగా మంగళవారం నుంచి తాండూరులో మూడు ఆధార్ కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే గా గెలిచిన నెలలోపే నూతన ఆదార్ సెంటర్ల ఏర్పాటుకు కృషిచేయడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. మాటలు కాదు పనులు చేసి చూపించి ప్రజల హృదయాలలో ఎమ్మెల్యే సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పలువురు ప్రశంసలు కురి పిస్తున్నారు. గతంలో పాలకులకు, అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ప్రజలు నానా కష్టాలు పడ్డారు. ప్రజల కష్టాలను దూరం చేసేందుకు ఎమ్మెల్యే చొరవ చూపి ఆధార్ సెంటర్లు ప్రారంభించడంతో పలువురు అభినందనలు తెలిపారు. తాండూరు అభివృద్ది మనోహరన్నతోనే సాధ్యమని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ సందర్బంగా ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని పాత ము నిసిపల్ భవనంలో ఏర్పాటు చేసిన ఆదార్ కేంద్రాలను ప్రజలు సద్వినీయోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలకు అణుగుణంగా ఆదార్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**శంకర్‌పల్లి, జనవరి 16 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికిగురైన గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగింది. పోలీసుల కథనంప్రకారం...మూడురోజుల కిందట మియాఖాన్ గడ్డ దగ్గర వాహనంపై నుంచి రోడ్డు మీద పడడంతో తలకి తీవ్ర గాయాలు కావడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇతని వయస్సు సుమారు 55 నుంచి 65 సంవత్సరాలు ఉంటాయి. చికిత్స పొందుతూ మంగళవారం చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఇతను కోల ముఖం, చామనచాయ రంగు, తెల్లగడ్డం, మీసాలు కలిగి ఉండి పచ్చ రంగు చొక్కా, బులుగు రంగు బనియన్, కాఫీ రంగుతో తెల్లటి రంగు డిజైన్ గళ్ల లుంగీ ధరించి ఉన్నాడని పోలలీసులు తెలిపారు. మృతుడి కుడిచేతిమీద బాల స్వామి అని పచ్చబొట్టుతో రాసి ఉంది. ఈ వివరాలనుబట్టి ఎవరైనా గుర్తిస్తే అటువంటి వారు మోకిల పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు.

# క్రీడాకారుల్లో ప్రతిభ వెలికితీసేందుకే హెచ్‌పీఎల్

**మెదక్ అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త:**

హౌసింగ్ బోర్డులోని క్రీడాకారుల్లోని ప్రతిభ వెలికితీసేందుకు హౌసింగ్ బోర్డు ప్రీమియర్ లీగ్ (హెచ్‌పీఎల్) సీజన్-3 నిర్వహించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హరితమిత్ర అవార్డుగ్రహీత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటుములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు. అన్ని జట్లు ప్రతిభ కనబర్చినప్పటికీ గెలిచేది మాత్రం ఒక్కరేనన్నారు. హౌసింగ్ బోర్డులో మూడు రోజుల పాటు జరిగిన క్రికెట్ పోటీలు కాలనీ వాసుల్లో క్రీడకారుల్లో ఎంతో ఉత్సాహం నింపాయన్నారు. హౌజింగ్ బోర్డు యువత క్రీడలతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని ఆయన కొనియాడారు. ఒక వైపు వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకుంటూ బిజీగా ఉంటూనే మరో వైపు పండుగలు వచ్చినప్పుడు కాలనీకివచ్చి సందడి చేస్తారన్నారు. మెదక్ జిల్లాకే ఆదర్శం హౌసింగ్ బోర్డు యువత అని కొనియాడారు. మునుముందు మరెన్నో క్రీడా పోటీలు నిర్వహించాలని, తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. విజయం సాధించిన ఆస్టెండ్ ఈగల్స్ జట్టుకు ట్రోఫీతో పాటు నగదు అందించారు. అలాగే రన్నరప్‌గా నిలిచిన క్రియేస్ హంటర్స్‌కు ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేశారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, టోర్నీ బెస్ట్ ప్లేయర్ అవార్డులను సైతం తిమ్మన్నగారి అనిల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను, టోర్నీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు యువత, హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**హెచ్‌పీఎల్ టోర్నీ విజేత ఆస్టెండ్ ఈగల్స్ జట్టు**



గెలుపొందిన జట్టుకు బహుమతులను అందజేస్తున్న తిమ్మన్నగారి అనిల్‌కుమార్

## ఘనంగా సంక్రాంతి పండుగ

**నారాయణఖేడ్, జనవరి 16 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో సంక్రాంతి పండుగను నప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ ముగ్గులు తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయ పద్దతితో ప్రతి ఒక్కరు ఇంటింట ముగ్గులు వేసి పండుగను ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతికి సాంప్రదయాలను గౌరవించే విధంగా మహిళలు సంక్రాంతి పండుగ ముగ్గులు ఎంతో ఆనందోత్సవాలతో ముగ్గులు వేసి జరుపుకుంటారు. ఆయా గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను కూడా అందజేస్తుంటారు. చిన్న పెద్ద తేడా లేకుండా పండుగను ఘనంగా జరుపుకుంటారు.

## నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**నారాయణఖేడ్, జనవరి 16 ప్రభాతవార్త:** నేడు(బుధవారం) నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి చేతుల మీదుగా నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గల కన్వెన్షన్ హాల్‌లో కల్యాణ లక్ష్మి పథకం చెక్కులను పంపిణీ చేయనున్నట్లు నారాయణఖేడ్ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

## పవనపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జనవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం పవన పుత్ర యువజన సంఘం అధ్వర్యంలతో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఏఎంసి వైస్ చైర్మన్ హన్మండ్ల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ చౌదరి మల్లేశం చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ రూ.2016, ద్వితీయ రూ.1116, తృతీయ రూ.516 నగదును అందించారు. పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజవ్వ, మల్లయ్య, వసంత, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పుల్లయ్య, రాజిరెడ్డి, రమేష్, యువజన సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య అక్షింతల పంపిణీ



ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జనవరి 16, ప్రభాతవార్త :** వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య శ్రీ రామమందిర నిర్మాణం జరుగుతుందని ఈనెల 22న జరిగే బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం యావత్ హిందూ సమాజానికి గొప్ప పర్వదినమని దేవక్కపల్లి గ్రామ సర్పంచ్ కరివేద విజయలక్ష్మీ అన్నారు. అయోధ్య రాముడి అక్షింతలు సోమవారం ఒడల పరిధిలోని దేవక్కపల్లి గ్రామానికి చేరుకోగా మహిళలు ఆటపాటలతో స్థానికంగా ఉన్న అంజనేయస్వామి అలయానికి ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజల అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా ఉంటా

**-రైతుబంధు సమితి మాజీ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి**

**మర్కుక్, జనవరి 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పేదలకు ఎలాంటి ఆపద వచ్చినా వారికి అండగా ఉంటానని రైతుబంధు సమితి మండల మాజీ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మర్కుక్ గ్రామానికి చెందిన ములకలపల్లి శేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న చంద్రశేఖర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఆయనతో పాటు మొర్సు లక్ష్మారెడ్డి ఉన్నారు.

## యువకుడు అదృశ్యం

**ఝరాసంగం, జనవరి 16, ప్రభాతవార్త:** పని చూసుకొస్తానని వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాకుండా అదృశ్యమైన సంఘటన పోలీసు ఠాణా పరిధిలోని మాచ్‌నూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... మాచ్‌నూర్ గ్రామానికి ఏర్పుల స్వప్నను మల్లాపూర్-హైద్రాబాద్‌కు చెందిన ఏర్పుల సాయినాథ్(25) వివాహం చేసుకుని ఇల్లరికంగా మాచ్‌నూర్‌లో అత్తింట్లో కాపురం చేస్తున్నాడన్నారు. వీరికి ఓ బాబుకు ఉన్నాడు. రాయికోడ్ మండలంలోని అమీర్ వద్ద కోళ్ల బండిపై పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా ఇటీవల పనని వదిలేశాడన్నారు. ఈ నెల 15న అమీర్ వద్దే పని చేసుకుంటానని ఇంట్లో చెప్పి వెళ్లిన సాయినాథ్ రాత్రికి ఎంతకూ ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకి కానరాలేదన్నారు. అదృశ్యమైన సాయినాథ్ భార్య ఏర్పుల స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్‌రెడ్డి వివరించారు.

## దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**పాపన్నపేట, జనవరి 16, ప్రభాతవార్త:** దేవాలయాల్లో మూడు నెలలుగా దొంగతనాలు చేస్తున్న వడ్డే దుర్గేష్(31) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డిఎస్‌పి ఆర్‌వి ఫణిదర్ కథనం ప్రకారం... టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన వడ్డే దుర్గేష్ మెదక్ జిల్లాలోని ఆయా ప్రాంతాల్లోని ఆలయాల తలుపులు పగల గొట్టి హుండీ, సీసీ కెమెరాలను, ఇతర వస్తువులను దొంగలించి అమ్ముకోవడాన్ని ఆనవాయితీగా మార్చుకుని రోజులను వెళ్లదీస్తున్నాడన్నారు. నిందితుడు దుర్గేష్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ గ్రామంలో ఎల్లమ్మ గుడిలో గత సంవత్సరం అక్టోబరు నెలల, దుమ్మలకుంట తండాలో సేవాలాల్ గుడితో గత సంవత్సరం నవంబరు నెలలో, పాపన్నపేడ మండలంలోని నార్సింగి గ్రామంలోని ఎల్లమ్మ గుడి, దాడి దేవుడి గుడిలో జనవరి మాసంలో దొంగతనాలు చేసినట్లునిందితుడు అంగీకరించాడన్నారు. నిందితుడి వద్ద సీసీ కెమెరా, డివిఆర్ బాక్స్, అమ్ప్లిఫైర్ బాక్స్, సౌండ్ బాక్స్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. మంగళవారం నిందితుడు దుర్గేష్‌పై కేసు నమోదు చేఇస రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి ఆర్‌వి ఫణిదర్ పేర్కొన్నారు. నింధితుడిని అదుపులోకి తీసుకున్న పాపన్నపేట, కొల్చారం ఎస్ఐలను, ఏఎస్ఐ గాలయ్య, కానిస్టేబుల్ దుర్గా ప్రసాద్, బసవరాజ్‌లను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.



వివరాలు తెలుపుతున్న డిఎస్‌పి ఆర్‌వి ఫధిధర్

